నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి


శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు

శుక్రవారం | 24 జనవరి 2025 | పేజీలు 8


## తీరంలో జాతీయ జెండా రెపరెపలు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఊటుకూరు పల్లెపాలెం దగ్గరలో ఉన్న పాతపాల దిబ్బ, జీలుగుల దిబ్బలో గురువారం జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖరరావు, ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోవు గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని తీర ప్రాంతంలో జాతీయ జెండాను ఎగురవేసి స్థానికుల్లో దేశభక్తిని నింపే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో కోస్ట్ గార్డ్స్, మెరైన్ సీఐ ప్రసాద్, ఎస్ఐ నరేష్, మత్స్యశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## చేయి తడిపితేనే.. పనులు

ఇది నాగులవరం సెక్రటరీ తీరు

***బోగోలు, మేజర్‌న్యూస్ :***

బోగోలు మండలం నాగులవరం పంచాయతీ సెక్రటరీ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పంచాయతీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇంటి పన్ను, ఎన్ఓసీ, నూతన గృహాలకు విద్యుత్ మీటర్ ఏర్పాటుకు ఎన్ఓసీ కోసం వెళ్లిన వారికి ముడుపులు అందిస్తేనే పనులు చేస్తానని నిర్మోహమాటంగా పంచాయతీ సెక్రటరీ చెబుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇంటి పన్నుకి ఒక రేటు, కరెంటు మీటరు ఎన్ఓసీకి ఒక రేటు విధించి ప్రజల నుండి భారీ మొత్తంలో వసూలు చేస్తున్నాడని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగినంత నగదు తీసుకొని తమ పనులను పూర్తి చేయకుండా ఇబ్బందులు పెడుతున్నాడని గ్రామస్తులు వాపోయారు. మద్యం సేవించి కార్యాలయాలకు వస్తున్నాడని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మీ పనులు చేసేది లేదు.. దిక్కున్న చోట చెప్పుకోండి.. అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విలేకరుల పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా, డ్యూటీలో ఉన్న ఉద్యోగిని బెదిరిస్తున్నారని, విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, తాను ఒక ఎస్సీనని, మీ అందరిపై అట్రాసిటీ కేసు పెడతానని సెక్రటరీ భాస్కర్ బెదిరిస్తున్నారు. అధికారులు విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### రెడ్‌క్రాస్ విషయంలో

## న్యాయం గెలిచింది

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఐదుగురు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు హైకోర్టులో విజయం దక్కింది. ఈనెల 21వ తేదీన జిల్లా కలెక్టర్ రెడ్‌క్రాస్ మేనేజ్మెంట్ కమిటీలోని ఐదుగురిని రాజకీయాల (వైసీపీ)తో సంబంధాలు ఉన్నాయన్న కారణంతో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, దామిశెట్టి సుదీర్ నాయుడు, గ్రంథం ప్రసన్న ఆంజనేయులు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా తొలగించడమే కాకుండా వారి ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా రద్దు చేయడం జరిగింది. ఈ విషయంపై కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్‌ను గురువారం హైకోర్టును ఆశ్రయించగా.. కేసు తీవ్రత దృష్ట్యా హైకోర్టు లంచ్ మోషన్ పిటిషన్‌లో విచారణకు స్వీకరించింది. మొత్తం రెండు అంశాలపై హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ప్రాథమిక సభ్యత్వం రద్దు ఎత్తివేయడం, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులుగా ఐదు మందిని కొనసాగించాలని కోరడం, హడావుడిగా నిర్వహించిన నూతన రెడ్ క్రాస్ చైర్మన్ ఎన్నికను నిలుపుదలకు చేయాలని కోరుతూ హైకోర్టుకు వెళ్లడం జరిగింది. అయితే మొదటి అంశంలో భాగంగా ప్రాథమిక సభ్యత్వాన్ని కొనసాగిస్తూ మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా కొనసాగించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాలపై స్టే ఇస్తూ మధ్యంతర -మిగతా 2లో

## ‘దోమలపై దండయాత్ర’

### ఉద్యమంలా నిర్వహించండి

- ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉండాలి
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలో పెరిగిపోయిన దోమల నిర్మూలన కుర్చీ పట్టిన దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని ప్రతి డివిజన్‌లో ఉద్యమంలా నిర్వహించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం 34వ డివిజన్ ప్రగతినగర్ బి-బ్లాక్‌లో -మిగతా 2లో

## తాగుడు నేర్పిన చోరీలు !

### ఒకరు అరెస్ట్ - బంగారు, వెండి నగలు స్వాధీనం





పుట్టుకతో అందరూ మంచి వారే.. పరిస్థితులు ప్రభావం మనిషిని మంచి, చెడులు వైపు నడిపిస్తాయి. అలానే ఒక యువకుడు తాగుడుకు బానిసై చోరీల బాటపట్టాడు.. చివరకు చోరీ కేసులో దొరికాడు, జైలుకెళ్లాడు. వివరాలిలా ఉన్నాయి.

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వనంతోపు రామకృష్ణ నగర్‌కు చెందిన గోపిశెట్టి సునీల్‌ను దర్గామిట్ట పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.2.64 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా గురువారం నగర డీఎస్పీ సింధు ప్రియ మీడియా సమావేశంలో మట్లాడారు. పగలు, రాత్రిపూట ఇంటి యజమానులు లేని సమయం చూసి ఇంటి దొంగతనాలకు పాల్పడే వారిని పేర్కొన్నారు. చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దర్గామిట్ట పోలీసులను అమె అభినందించారు. ఇతనిపై పాతకేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దర్గామిట్ట సీఐ రోసయ్యతోపాటు ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు.

# మాంసం మార్కెట్‌లను పరిశుభ్రంగా ఉంచండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం మార్కెట్లలో సూచించిన అన్ని ప్రమాణాలను పాటించాలని, ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ చేపల మార్కెట్, మటన్ మార్కెట్ ప్రాంగణాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్లలో అవసరమైన మేరకు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఇతర విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు, వినియోగదారులకు సౌలభ్యం కల్పించాలని సూచించారు. మార్కెట్ వ్యాపార సమయాల్లో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు సూచించారు. దుకాణాల ముందు బోర్డులు, సూచికలు వంటి వాటిని రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేయకుండా దుకాణాల ప్రాంగణాల్లోనే ఉంచుకునేలా నిర్వాహకులను హెచ్చరించాలని తెలియజేశారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తప్పనిసరిగా నగరపాలక సంస్థ నుంచి ట్రేడ్ లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు నాటిన గుంజలను కూడా పూర్తిగా తొలగించేయాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ యస్ఈ రామ్మోహన్‌రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జేకే యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రూరల్ పరిధిలోని పొట్టేపాలెంకు చెందిన పెనుబడి సాయి రాజ్ కుమార్ జన్మదిన పురస్కరించుకుని నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సాయి రాజ్‌కుమార్ నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం నెల్లూరు బారాషాహిద్ దర్గాతో పాటు అనేక ప్రాంతాల్లో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చెంగల్పట్టు ప్రసన్నకుమార్ రెడ్డి, కొండిశెట్టి జగదీష్, ప్రసాద్ రెడ్డి, నైజాం, సాయికిరణ్, విజయ్, నందుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ విషయంలో న్యాయం గెలిచింది

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇచ్చింది. 14 రోజుల తర్వాత ఫర్దర్ హియరింగ్‌కు అవకాశం కల్పించింది. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్స్ ఫలితంగా ఆ ఐదుగురు సభ్యుల ప్రాథమిక సభ్యత్వంతోపాటు వారు మేనేజ్మెంట్ కమిటీలో సభ్యులుగా కొనసాగుతారు. ఇక రెండో అంశంలో భాగంగా హడావిడిగా గురువారం చేపట్టిన చైర్మన్ ఎన్నిక వాయిదా వేయమని కోరగా, అందుకు సంబంధించి 14 రోజుల తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని, నూతన చైర్మన్ ఎన్నిక హైకోర్ట్ ఉత్తర్వులకు లోబడి ఫలితాలు ఉంటాయని తెలిపారు.

## 'దోమలపై దండయాత్ర'

## ఉద్యమంలా నిర్వహించండి



(మొదటి పేజీ తరువాయి)

దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం పారిశుధ్య అధికారులు, సిబ్బందితో కలిసి దోమలను నిర్మూలించే ప్రక్రియలో భాగంగా మురికి కాలువలో ఆయిల్ బాల్స్, కిరోసిన్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పాటు రోగాలబారిన పడుతున్నారని, దీనిపై పారిశుధ్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి 26 డివిజన్‌లలో ప్రతిరోజు పారిశుధ్య అధికారులు నిర్వహించాలన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉన్న ప్రాంతాలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటి నిర్మూలనకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచలనాయుడు, టీడీపీ నాయకులు షేక్ రియాజ్, సాబీర్ ఖాన్, షంషుద్దీన్, చిన్న మస్తాన్, ప్రసాద్, శంకర్, షరీఫ్, మురళి, నబీసాహెబ్, దిల్షాద్ ఖాన్, పెంచలమ్మ, నరసింహారెడ్డి, శ్రీధర్‌నాయుడు, ఆసీఫ్, యస్ధాని, మల్లి, ఉదయ్, ముక్తియార్, షరీఫ్, ఖాజా, సుల్తాన్, నది, నరసయ్య, రమణయ్య, ఇస్మాయిల్, ముతహర్ బాషా, ఖలీమ్, ఉమామహేశ్వరరావు, శివాజీ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మంత్రి నారాయణ ఓ పావులా వాడుకుంటున్నారు : కాకాణి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని పదవి నుంచి తొలగించేందుకు మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను ఓ పావులా వాడుకుంటున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. గురువారం నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్‌లో సభ్యుల ప్రాథమిక సభ్యత్వం రద్దు, చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిపై మంత్రి నారాయణ కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రెడ్‌క్రాస్ అనేది ఒక స్వచ్ఛంద సేవా సంస్థ అని, ఈ రెడ్ క్రాస్‌లో కుల, జాతి, మత, రాజకీయ వ్యవహారాలకు సంబంధం లేకుండా ఎవరైనా సభ్యులుగా ఉండవచ్చని, నేరస్తులను మాత్రమే రెడ్ క్రాస్‌లో సభ్యత్వం రద్దు చేయొచ్చని, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెడ్‌క్రాస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నెల్లూరు రెడ్‌క్రాస్‌కు ఎన్నో సేవలు చేశారని, కేవలం వైసీపీకి సానుభూతిపరులుగా ఉన్నారన్న ఉద్దేశంతో రెడ్‌క్రాస్ చైర్మన్‌తోపాటు మరో నలుగురు సభ్యులను కలెక్టర్ ఆనంద్ తొలగించడం అన్యాయమని, రెడ్‌క్రాస్ నిబంధనలకు విరుద్ధమని, ఐఏఎస్ చదువుకున్న నెల్లూరు జిల్లా కలెక్టర్ ప్రజలకు సేవ చేయాల్సిందిపోయి రాజకీయ నాయకులకు తొత్తులా వ్యవహరిస్తున్నారని, మంత్రిగా పని చేస్తున్న నారాయణ తన ఆసుపత్రి స్వలాభాల కోసం రెడ్‌క్రాస్‌ను పావులా వాడుకునేందుకు సిద్ధం అయ్యారని ఆరోపించారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్‌లో కొనసాగాలంటే, కొన్ని యూనిఫాం నిబంధనలు ఉంటాయన్నారు. రెడ్‌క్రాస్‌లో సభ్యత్వం ఉండాలంటే కుల, మత, ప్రాంతం, రాజకీయాలతో సంబంధం లేదని, కేవలం నేర చరిత్ర ఉంటే మాత్రం రెడ్‌క్రాస్ సభ్యులుగా కొనసాగే అవకాశం లేదని చెప్పారు. నెల్లూరు రెడ్ క్రాస్‌లో ఉన్న సభ్యులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రాజకీయ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. అంతేకాక రెడ్‌క్రాస్ ప్రతినిధిగా ఒక బీజేపీ ఎంపీగా ఉన్నారని గుర్తు చేశారు. మంత్రి నారాయణకు సేవ గురించి, రెడ్‌క్రాస్ గురించి తెలియదన్నారు. దేశవ్యాప్తంగా నెల్లూరు రెడ్‌క్రాస్‌లో సభ్యత్వాలు రద్దు గురించి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు రెడ్ క్రాస్‌లో వైసిపి వారిని మాత్రమే టార్గెట్ చేశారని ఆరోపించారు. నారాయణ మెడికల్ కాలేజిలో 15 సంవత్సరాలుగా పని చేస్తున్న విజయ్ కుమార్ అనే వ్యక్తిని రెడ్‌క్రాస్‌లో చేర్చి రెడ్‌క్రాస్‌ను చేజిక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

మంత్రి నారాయణ బయట కొందరిని పురమాయించి తనను వ్యక్తిగతంగా దోషించేలా చేస్తున్నారన్నారు. మీరు ఎంత దూషించినా మీ తప్పులు ప్రశ్నిస్తూనే ఉంటానని పేర్కొన్నారు. మంత్రి నారాయణ చేసే ఇలాంటి తప్పులు వల్ల రెడ్‌క్రాస్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు.

తొందర్లో రెడ్‌క్రాస్‌లో తాము చేసిన సేవలు మొత్తం ప్రజలు ముందుకు తీసుకు వస్తామన్నారు. నారాయణ వ్యాపారాలు మాత్రమే కాదు సేవ కూడా చేయడం నేర్చుకో అన్నారు. రెడ్‌క్రాస్‌లో ఉండాలనే కన్నా.. రెడ్‌క్రాస్‌కు జరుగుతున్న నష్టాన్ని ఆపేందుకు నావంతు కృషి చేస్తా అన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జయంతి వేడుకలు

- యువగళంతో రాక్షస పాలనను సాగనంపాడు
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు కుప్పం నుంచి విశాఖ వరకు 3,200 కిలోమీటర్లు మేర యువగళం పాదయాత్ర చేపట్టి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో లోకేష్ బాబు 43వ జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులతో కలిసి 43 కేజీల కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యువగళం పాదయాత్రను అడ్డుకో వాలని చూసినా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు నారా లోకేష్ అన్నారు. గత ప్రభుత్వంలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను అధికారం చేపటిన ఆరు నెలల్లోనే చక్కదిద్దిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం వైద్యశాలలో టీడీపీ నాయకులు చేపడుతున్న రక్తదాన శిబిరాన్ని సందర్శించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, కలివెల జ్యోతి, నల్లిపోగు నరసింహ, సంధానీ, సజిల్, రెడ్డిబత్తిన వెంకటేశ్వర్లు, నరసింహ, తుమ్మల కిరణ్, సాయి, హరీష్, గద్దం శ్రీను, బొజ్జ శ్రీను, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా బోగోలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా, పండుగలా నిర్వహించారు. కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి, ప్రజలకు భరోసా, నమ్మకం కల్పించడానికి నాడు నారా లోకేష్ యువగళం కార్యక్రమం చేపట్టారని తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. ఎన్టీఆర్ మనవడిగా, చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నా రన్నారు. యువగళం పాదయాత్ర చేపట్టి వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, వాటికి నేడు పరిష్కారం చూపుతు న్నారన్నారు. కోటి సభ్యత్వాలు జరిగాయాంటే అది లోకేష్ కృషి అని అన్నారు. సభ్యత్వాలు తీసుకున్న వారిలో ఎక్కువ మంది యువత ఉండటం లోకేష్ పై రాష్ట్రంలోని యువత పెట్టుకున్న ఆశలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వరులు, లెల్లపల్లి సుధీర్, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్‌రెడ్డి, పుట్ట సుబ్బారావు, గోచిపాతల సంజయ్, పైడి హర్ష, రామ్మోహన్ రెడ్డి, నాటకరాని రంగయ్య, అశోక్ నాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో లోకేష్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు మండల కేంద్రమైన మర్రిపాడులో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మర్రిపాడు సెంటర్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో లోకేష్ పేరు మీద పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిక్కవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు మాదుపూరి చంద్రబాబు మర్రిపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు శాఖాపురం సురేష్, కోట విజయభాస్కర్‌రెడ్డి, సన్నువారిపల్లి యువనాయకులు గుమ్మ రవీంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కన్నెమరకల వెంకటేశ్వర్లు, ఎస్‌డీ గౌస్ భాషా ఎంపులూరి రమేష్, జడపల్లి అంజి, కన్నెలూరి ఏడుకొండలు, కన్నెలూరి హరీష్, కన్నెలూరి చంద్రబాబు, నిరంజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా క్షేత్ర కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు పొదలకూరు రోడ్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బాలికలకు మరియు మహిళలు కోసం అద్భుతమైన పథకాలను అందిస్తోందని క్షేత్ర ప్రచార సహాయకులు పి.హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే అమ్మాయిల అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళలు ప్రస్తుతం అని రంగాల్లో విజయం సాధిస్తున్నారని అయన పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యారంగంలో ఉపాధి రంగంలో కూడా మహిళలు ముందంజలో ఉండడం సంతోషకరమన్నారు, ప్రముఖ న్యాయవాది రమాదేవి మాట్లాడుతూ.. సెల్ ఫోన్‌లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోరాదని నేరాలు సంఖ్య పెరుగుతున్న తరుణంలో విద్యార్థులలో అన్ని విధాల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు తక్షణమే పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఏ.జ్యోతిర్మయి మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యత సాధించాలన్నారు. వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను, స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఆయన్ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసిం హులు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ కేసీ విక్రమ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో పిచ్చికుక్క వీరంగం

- 12 మందిపై దాడి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్‌లో ఓ పిచ్చికుక్క గురువారం వీరంగం సృష్టిం చింది. ఆ పిచ్చికుక్క వీరంగం తో 12 మంది గాయపడ్డారు. పిచ్చికుక్క వల్ల విపరీతంగా గాయపడిన బాలుడు షేక్ అబ్దుల్ రహమాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తరలించడంతో వైద్యాధికారి గోపీనాథ్ చికిత్సను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గోపీనాథ్ మాట్లాడుతూ పిచ్చి కుక్క కరిసిన వెంటనే యాక్షన్ వేయించుకోవాలని ఆయన మండల ప్రజలకు కోరారు. పిచ్చికుక్క కరిసిన బాధితులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు సీనియర్ నాయకులు శాఖమూరి నారాయణలు పరామర్శించారు.

# చిలకపాడులో పొగాకు బ్యారన్లు దగ్ధం

**10 లక్షల ఆస్తి నష్టం**



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు గ్రామంలో గురువారం రెండు పొగాకు బ్యారన్లు దగ్ధమై ఆ రైతులకు పది లక్షల ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. రెండు బ్యారన్లలో పొగాకును క్యూరింగ్ చేసేందుకు అల్లుడు కర్రకు అల్లి బ్యారన్లలో ఉంచగా కర్రకు అల్లిన ఆకు గొట్టాల మీద పడడంతో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. గొట్టాలపై ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రమాదం జరిగిన వెంటనే విపరీతంగా అగ్ని ప్రమాదం సంభవించింది. అల్లుడు కర్రతో పాటు పొగాకు గొట్టాలు తదితరు సామాగ్రి కాలి బూడిద అయిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. ఏది ఏమైనప్పటికీ ఆరుగాలం అష్ట కష్టాలు పడి పండించిన పంట కళ్ళేదుటే ఎదుటే బూడిదవుతుంటే ఆ రైతుల ఆవేదనకు అంతులేకుండా పోయింది. కావున నష్టపోయిన రైతులకు పొగాకు బోర్డు ఆదుకోవాలని పరువు కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ నేత లోకేష్

## ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నారా లోకేష్
## టీడీపీ మండల యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా చేపడుతూ, ప్రతి కుటుంబానికి తోడుగా నిలుస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజలకు గుర్తుండి పోయేలా నిలుస్తున్న నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని జలదంకి మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన జలదంకి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు తెలుసుకుని వారి అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలు ప్రవేశ పెట్టారని తెలిపారు. చంద్రబాబు నాయుడు విజన్ స్ఫూర్తితో లోకేష్ కూడా రాష్ట్రాన్ని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానం లోకే తీసుకొని రావాలని ప్రయత్నాలు చేస్తున్న ఇందులో భాగంగా వివిధ దేశాల పారిశ్రామికవేత్తలతో కూడా లోకేష్ చర్చిలు జరుగుతున్నారు. ఇతర దేశాల సంబంధించిన పారిశ్రామికవేత్తలు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని చెప్పడంతో ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారు. ఇదే కొనసాగితే నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సువర్ణ యుగంలా తయారవుతుందని మొనగాల తిరుమలరెడ్డి తెలిపారు. అనంతరం నారా లోకేష్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, జనసేన బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జలదంకి మండలాన్ని ప్రత్యేకంగా తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయన ఆదేశాలతో జలదంకి మండలంలో జలదంకి మనలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వంలో ఉన్న టిడిపి జనసేన బిజెపి నాయకుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు పాల్గొన్నారు.

## పొలంబడిలో రైతులకు శిక్షణ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** వరిలో తెగుళ్లు వ్యాప్తి చెందకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వనరుల ఏవో శైలజ కుమారి అన్నారు. చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామంలో ఏవో శశిధర్ ఆధ్వర్యంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. శైలజ కుమారి మాట్లాడుతూ.. రైతులు క్రమం తప్పకుండా చేలను పరిశీలించాలన్నారు. పురుగుమందులు, రసాయన ఎరువులు అవసరం మేరకు మాత్ర మే వాడాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని ఏవో శశిధర్ సూచించారు. మండలంలో రైతులంతా ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటను ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ మమత రైతులు పాల్గొన్నారు.

## నగిషీ నిర్వాహకులకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక చెక్కనగిషీ కేంద్రంలో నిర్వాహకులు గౌసియాబేగం, జాకీర్ హుస్సేన్లతోపాటు ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు హాజరయ్యే అవకాశం దక్కించుకున్న సందానీ, షాహీన్ దంపతులను గురువారం టీడీపీ నాయకులు సన్మానించారు. కేంద్రంలో మహిళలకు ఉపాధి కల్పించడంతోపాటు నగిషీ వస్తువుల తయారీలో అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతిని సంపాదించడం అభినందనీయమన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో చెక్కనగిషీ కేంద్రం అభివృద్ధికి అన్నివిధాల సహకరిసా మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబుయాదవ్, టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యకుడు రియాజ్, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్ర బాబు, టీడీపీ నాయకులు సందానీ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కందమూరు గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని కందమూరు గ్రామంలో పండుగ వాతావరణంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం 42కేజీల భారీ కేక్‌ను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేసి అందరికీ అందించడం జరిగింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందిపడుతున్న రోజుల్లో, వాళ్ళందరికీ రక్షణ కవచంగా నారా లోకేష్ నిలబడ్డారని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి వైసిపి పార్టీని అంతమొందించి అధికారంలోకి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా నారా లోకేష్ కృషి చేశారు. మరొకసారి మా యువనాయకులు మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆ దేవుడి ఆశీస్సుల తో వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన కోరుకుం టున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ మముజుల ప్రదీప్, టిడిపి నాయకులు చిన్న పెంచల నాయుడు, పెద్ద పెంచల నాయుడు, ఉప సర్పంచ్ మధు, టిడిపి నాయకులు సింహాద్రి నాయుడు, సునీల్ నాయుడు, రామానాయుడు, ఈశ్వరయ్య, మహేష్ నాయుడు, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తాతకుతగ్గ మనుమడు, తండ్రికితగ్గ తనయుడు నారాలోకేష్

## ఆత్మకూరులో ఘనంగా జన్మదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా ఇనుమడింపజేసిన తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు తగ్గ మనుమడు, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయించిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబుకు తగిన తనయుడు, అత్యంత సమర్ధపాలకుడు యువనేత, టిడిపి జాతీయ ప్రదానకార్యదర్శి, రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి నారాలోకేష్ అని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రదేవాదాయశాకామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులోని తెలుగుదేశం కార్యాలయంలో గురువారం నారాలోకేష్‌బాబు జన్మదినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, జిల్లా టిడిపి అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు,పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కౌన్సిలర్లు లోకేష్‌బాబు జన్మదినేఓత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు చంద్రారెడ్డి, పెంచలరావు, ఖాదర్‌బాషా, పి.శ్రీరాములు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు ప్రసంగించారు. నారాలోకేష్‌బాబు యువగళం పేరుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వేలాదికిలోమీటర్ల పాదయాత్రచేసి అన్నివర్గాల సమస్యలు తెలుసుకున్నారని, అన్ని ప్రాంతాల పరిస్థితిని గమనించారని, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారకుడయ్యారని కొనియాడారు. ఆయన నేతృత్వంలో దేశంలోనే ఏపార్టీకిలేనివిధంగా తెలుగుదేశంకు కోటికిపైగా సభ్యత్వాలు చేయించడంలో కీలకపాత్రపోసించారని, అటు పరిపాలన సాగిస్తూనే టిడిపి కార్యర్తల సంక్షేమానికి అనూహ్యంగా కృషిచేశారని, సభ్యత్వం తీసుకున్నవారికి ప్రమాదభీమా సౌకర్యం కల్పించి భరోసా కల్పించారని, విద్యామంత్రిగా ఆయన రాష్ట్రంలో అస్థవ్యస్థంగా ఉన్న విద్యావ్యవస్థను గాడినపెడుతున్నారని, ఐటిమంత్రిగా దావోస్‌లో పర్యటిస్తూ అనేక బహుళజాతికంపెనీల యజమానులతో చర్చించి మన రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నారని వారు కొనియాడారు. యువనాయకుడైన లోకేష్ పరిపాలనలో తాతకుతగ్గ మనుమడుగా, తండ్రికి తగ్గ తనయుడుగా పేరుప్రఖ్యాతులు సంపాదించారని నాయకులు పేర్కొన్నారు. వారంతా లోకేష్‌బాబుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు



తెలుపుతూ ఆయన నిండునూరేళ్ళపాటు ఇలాంటి జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, మరింతగా ఉన్నతపదవుల్లో రాణించాలని, ఆయన సుఖసంతోషాలతో విలసిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్,కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, ఆత్మకూరు సాగునీటిసంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు, న్యాయవాది ఎల్.వి.రమణయ్య, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేవ్వర్లు నాయుడు, తెలుగుదేశం నాయకులు గొట్టిగుండాల బుజ్జారెడ్డి, దాసరి మధుసూధనరావు, ఒంటేరు మల్లికార్జున, పెళ్ళూరు సునీత, మథీన్, హయత్‌బాషా, తోడేటి వెంకటయ్య, చంద్రపాటి మంగమ్మ, కరేటి హజరత్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 42వ జన్మదిన వేడుకలను భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు ఎమ్మెల్యే తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన అంతం అందించడానికి ప్రజలకు భరోసా నమ్మకం కల్పించడానికి నారా లోకేష్ యువగళం అనే కార్యక్రమాన్ని చేపట్టడం రాష్ట్రంలో ఈ కార్యక్రమం ఒక సంచలంగా మారింది. యువకులను, యువతులను ఈ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకునింది. పార్టీ కష్ట కాలంలో ఈ కార్యక్రమం ఎంతో పార్టీకి అండగా ఉందని తెలిపారు. ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని తెలిపారు. పాదయాత్ర చేపట్టి వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకొని వాటికి నేడు పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. కోటి సభ్యత్వాలు జరిగాయిఅంటే అది ఒక లోకేష్ కృషి అని తెలిపారు. సభ్యత్వాలు తీసుకున్న వారిలో ఎక్కువమంది యువత ఉండడం లోకేష్ పై రాష్ట్రంలోని యువత పెట్టుకున్న ఆశలకు నిదర్శనమని తెలిపారు. లోకేష్‌ను బావి ముఖ్యమంత్రిని చేసే విధంగా టీడీపీని బలోపేతం చేద్దామని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజకుమార్, పోతుగంటి అలేఖ్య భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గురుకులం పాఠశాలలో స్వచ్ఛత ఫక్వాడ కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జనతాపేట శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంగళరావు నగర్‌లో ఉన్న గురుకులం పాఠశాలలో గురువారం స్వచ్ఛత ఫక్వాడ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వాహిచారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ఫక్వాడ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాంతీయ కార్యాలయం సీనియర్ మేనేజర్ కె.అజయ్సింహా రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత అలవాటు చేయాలని పాఠశాల సిబ్బందిని కోరారు. సరళరుణకేంద్ర కావలి విభాగం సీనియర్ మేనేజర్ జి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు అతి తక్కువ వడ్డీకే గృహ, వాహన, రుణం ఇస్తున్నామని తెలియజేశారు. ప్రస్తుతం బ్యాంకులో రిటైల్ పండుగ రుణాలు క్యాంపెయిన్ ద్వారా 31వ తేదీ వరకు గృహ, వాహన, రుణం ఇస్తున్నామని సోలార్, మరియు మార్టగేజ్ లోనులకు ప్రాసెసింగ్ చార్జీలు, మార్టగేజ్ చార్జీలు లేవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ పద్మ లోచన్ సేతి, మరియు కావలి జనతాపేట శాఖ మేనేజర్ కె.శ్రీకాంత్, సరళరుణ కేంద్రకావలి విభాగం అసిస్టెంట్ మేనేజర్ కె.రాజశేఖర్ రావు, పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు, రాష్ట్ర యూత్ ఐకాన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఏఎస్ పేటలో ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు, పులిమి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ ఖాజా మియా, మాజీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్బాషా, సూరం మాలకొండ రెడ్డి, దలువాయి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు నాయుడు, పద్మయ్య, ఎల్లారెడ్డి, సుధాకర్ నాయుడు, అబ్బిరెడ్డి, సయ్యద్ మాబు, షేక్ యస్దాని, మనోజ్, సురేష్, అస్లాం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పొదలకూరు పట్టణం నందు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, విద్యార్థులకు, ప్రజలకు పంచి పెట్టారు. నారా లోకేష్‌కి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు బక్కయ్య నాయుడు, బోగోలు భాస్కర్‌రెడ్డి, కలగట్ల సందీప్, జడపల్లి సూర్య, వెంపులూరు అరుణమ్మ, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, షేక్ జమీర్ భాష, కరియావుల శ్రీనివాసులు నాయుడు, దేవినేని శరత్, సాధం గిరి, తాటి బోయిన కృష్ణయ్య, అలుపూరు శ్రీనివాసులు, రావూరి సుధీర్ నాయుడు, మల్లినేని వెంకటేష్, కర్రీయావుల నారప నాయుడు, అనిశెట్టి వీరేంద్ర, బ్రహ్మదేవి చంద్ర, అమర్తలూరు చెంచయ్య, ఆకులూరి విజయ, పిన్నెల ప్రభాకర్, మధు, కొమ్మి చిరంజీవి, రామలింగయ్య నాయుడు, అయిత సురేష్, విరుమండి కృష్ణ, జువ్వలగుంట బాలచంద్ర, బోగోలు జవహర్ రెడ్డి, పి.విష్ణు, పోలిశెట్టి బ్రహ్మయ్య, గౌరాబట్టిన శ్రీకాంత్, పాలెం శివ, మంగిలిపూడి నవీన్, ఎ.సునీల్, గుంజి రోహిత్, కాకులూరు చిన్న, చంద్రశేఖర్, బొడ్డు గురుస్వామి, దేగ హరి నారాయణ, సుభాన్, వల్లి సాహెబ్, గొలగమూరి శ్రీనివాసులు, టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతాజీకి నివాళులు : కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఎమ్మెల్యే కావ్య సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. హింసవాదంలో దేశ స్వతంత్రం కోసం కృషి చేసిన వ్యక్తిని ఇందుకోసం ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపించారని తెలిపారు. దేశంలో ఎనలేని యువతలో చైతన్యాన్ని తీసుకువచ్చిన వ్యక్తిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. నిబద్ధత కలిగి నిస్వార్థ స్ఫూర్తిదాయకమైన నాయకుడు నేతాజీ అని ఆయన సేవలను కొనియాడారు. నేడు ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని మనం నమ్మిన దానికోసం అందరికీ ఉపయోగపడే విధంగా మనస్ఫూర్తిగా తీసుకొని శాయ శక్తుల ప్రయత్నించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు లేఖ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ ఫోటో ఉందని ఏపీ సీఎం క్యాంపు కార్యాలయానికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొందరు వ్యక్తులు వినూత్న ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులం అంటూ సీఎం కార్యాలయానికి లేఖ రాశారు. ఈ మేరకు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డీఎల్‌పిఓ రాధా మాధవిలత గురువారం విచారణ విచారణ నిమిత్తం బోగోలు పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంతో పాటు సిబ్బందిని విచారణ చేయగా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో లేదని నిర్ధారణ చేసుకున్నారు. అయితే సమాచారం అందుకున్న జనసేన టిడిపి నాయకులు డీఎల్‌పిఓ రాధా మాధవిలతను వారి పేర్లు తెలపాలని కోరారు. ఈ విషయంపై డీఎల్‌పిఓ రాధా మాధవిలత మాట్లాడుతూ.. సీఎం కార్యాలయానికి పంపిన ఫిర్యాదులో ఎటువంటి వ్యక్తుల పేర్లు చిరునమాలు లేవని చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణకు వచ్చామని ఆమె పేర్కొన్నారు. ఆమెతో పాటు టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు చిలకపాటి వెంకటేశ్వర్లు ఇతర నాయకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల ట్యాంకర్, ఆటో ఢీ.. డ్రైవర్లకు గాయాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్కు సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద పాల ట్యాంకర్ ఆటో ఢీకొని ఇద్దరు వాహనాల్లోని డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. రహదారిపై వెళ్లే ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానం నేర్పించడమే 'ఉల్లాస్' లక్ష్యం

- డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి
- ఉల్లాస్ కార్యక్రమంపై ఎంపీడీఓలు, ఏపీఎంలకు శిక్షణ




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానం నేర్పించి అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి అన్నారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై ఎంపీడీఓలు, ఏపీఎంలకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి మాట్లాడుతూ.. జిల్లాలోని పొదుపుసంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపరిచి కనీస అక్షర జ్ఞానం బోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అక్షర కేంద్రాలకు అభ్యాసకులందరూ క్రమంతప్పకుండా విచ్చేసి అక్షరాలు నేర్చుకునేలా చూడాలని డిఆర్‌డిఎ సిబ్బందిని కోరారు. ఎంపిడివోలు ఈ కేంద్రాలను సందర్శించి కార్యక్రమ పురోగతిని పరిశీలించి, అక్షరాస్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అక్షరాస్యత శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్.మహ్మద్ ఆజాద్ మాట్లాడుతూ జిల్లాలో పొదుపుసంఘాల్లోని 19178 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్య పుస్తకాలు, వీడియో పాఠాల ఆధారంగా వారికి సులువుగా అర్థమయ్యేలా వాలంటీర్ టీచర్ల ద్వారా అక్షరజ్ఞానం కల్పించనున్నట్లు చెప్పారు. వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వయోజన విద్యకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్ మహ్మద్ ఆజాద్, శిక్షకులు శైలజ, మస్తాన్‌రెడ్డి, నారాయణరావు, రాజా, ఎంపీడీఓలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగమే కీలకం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గురువారం బుచ్చిరెడ్డిపాలెం మండలం లోని రేబాల రైతు సేవ కేంద్రంలో ఏఈఓ, విఏఏ, విహెచ్ఏ, ఎంపీవోలకు పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ కె.వి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. పంట కోత ప్రయోగాల నివేదిక ఆధారంగానే కర్షకులకు ఫసల్ బీమా యోజన సొమ్ము వస్తుందని తెలియజేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి నిర్దేశిత ప్రాంతాల్లో 25 మీటర్ల విస్తీర్ణంలో పంట కోసి దిగుబడి లెక్కించాలి. ప్రతి గ్రామంలో నాలుగు వేరు వేరు ప్రాంతాల్లో ఈ ప్రక్రియ చేయాలి. వచ్చిన ఫలితాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు పంపాలి. వరదలు, వర్షాలు, తుఫాన్లు తదితర ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు పంటలు కోల్పోయినప్పుడు ఈ నివేదికలే ప్రామాణికం. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# యువగళం రథసారథి జన్మదిన వేడుకలు




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** యువగళం పాదయాత్రతో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అన్నారు. వరికుంటపాడులో గురువారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, మానవ వనరుల, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను టీడీపీ మండల అధ్యక్షులుచంద్ర మధుసూదన్ రావు, మండల నాయకులు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి రావెళ్ల నాగేంద్ర, నక్కల గండి చైర్మన్ మధు, వైస్ ఎంపీపీ టు దేవన బోయిన మధు, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రసూల్ పఠాన్, క్లస్టర్ ఇన్‌చార్జ్ పోక మహేష్, బూత్ ఇన్‌చార్జ్ పొద మాధవరావు, సుంకర రాధా, శివరామిరెడ్డి, లాబాను, అహరోను, ఆరి కొండ వెంకటరత్నం, శాంతమ్మ, అరుణ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సర్కార్ జాతీయ రహదారుల
# అభివృద్ధికి రూ.35వేల కోట్లు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రహదారుల అభివృద్ధి, నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ పేర్కొన్నారు. 2019-20 నుంచి 2023-24 వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రహదారులు శోచనీయ పరిస్థితికి చేరుకున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత లేకుండా చేస్తూ, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం రూ.35,000 కోట్లు కేటాయించడం విశేషమని చిలకా ప్రవీణ్ తెలిపారు. ఈ నిధులతో 2,682 కి.మీ పొడవున కొత్త జాతీయ రహదారులను నిర్మించడమే కాకుండా, రాష్ట్ర రహదారులపై ప్రజలకు ఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 1,774 కి.మీ పొడవున్న రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మారుస్తూ అభివృద్ధి చేశారని ఆయన వివరించారు. ఇదిలా ఉంటే, వైసీపీ ప్రభుత్వం రహదారుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ అన్నారు.

# రెడ్ క్రాస్ చైర్మన్‌గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి

## డిఆర్ఓ సమక్షంలో ఎన్నిక



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రెడ్‌క్రాస్ చైర్మన్‌గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా చామర్తి జనార్దన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు ఎన్నిక కార్యక్రమం గురువారం ఆయన ఛాంబర్లో నిర్వహించారు. 9 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు. తొలుత రెడ్‌క్రాస్ సెక్రటరీ మస్తానయ్య చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లను ప్రతిపాదించవలసిందిగా సభ్యులను కోరారు. చైర్మన్ పదవికి వాకాటి విజయ్ కుమార్ రెడ్డి పేరును గునుపాటి ప్రసాద్‌రెడ్డి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే వైస్ చైర్మన్ పదవికి చామర్తి జనార్దన్ రాజు పేరును కలిగిరి శ్రీహరి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతం ట్రజరర్‌గా వ్యవహరిస్తున్న సురేష్ కుమార్ జైన్‌ను కొనసాగించాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను సభ్యులు అభినందించారు. చైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం వల్ల, కొంతమంది సభ్యులను తొలగించడం వల్ల ఈ ఎన్నిక జరిగిందని డీఆర్ఓ తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో నేతాజీ పైలెట్ హై స్కూల్లో జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్ నేతాజీ సుబ్బారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గురువారం హాజరయ్యారు. ముందుగా మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పర్వతరెడ్డి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్రం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలను గురించి విద్యార్థులకు వివరించారు. సాయుధ దళాలకు వెళ్లేవారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శమని పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన బాటలో ప్రతి విద్యార్థి నడవాలని ఆయన సూచించారు.



## యూహెచ్‌సిలో ల్యాబ్ టెక్నీషియన్ కావాలి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 29 డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29వ డివిజన్ పరిధిలోని యూహెచ్‌సిలో ల్యాబ్ టెక్నీషియన్ లేనందున ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున సత్వరగా ఆ ఖాళీ నీ భర్తీ చేసి ప్రజలకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ సత్తార్, వైసిపి నాయకులు షేక్, జాకీర్ హుస్సేన్, జుబెర్ పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి విద్యాశాఖ మంత్రి యువ నేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారామపురం బస్టాండ్ సెంటర్లో, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, మండల తెలుగు యువత నాయకులు పసుపులేటి వికాస్ బాబు, ఎడమ ప్రవీణ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం జిందాబాద్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. బస్టాండ్ సెంటర్లో బాణాసంచా పెద్ద ఎత్తున పేల్చారు. ఈ సందర్భంగా టీడీపీ యువనేత పసుపులేటి వికాస్ బాబు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్న పరిస్థితుల్లో యువ గళం పేరుతో పాదయాత్రను ప్రారంభించి సుమారు మూడువేల కిలోమీటర్లు నిర్వహించి టీడీపీ నాయకుల్లో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి దిగ్విజయంగా పాదయాత్రను పూర్తి చేసిన నేత మన యువ నాయకుడు లోకేష్ బాబు అన్నారు. విజయం ఉన్న చోట కాకుండా అపజయం ఉన్నచోట విజయాన్ని సాధించిన నేతగా అభివర్ణించారు. ఐటి, విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రానికి విశిష్ట సేవలను అందిస్తున్న మంత్రి నారా లోకేష్ బాబు, భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించి రాష్ట్రానికి దిశానిర్దేశం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పుర ప్రజలకు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు, మొత్తం శెట్టి చెన్నకేశవులు, మాజీ



జెడ్పిటిసి సభ్యురాలు కలివెల జ్యోతి, పిడుగు రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దేవర వెంకటేశ్వర్లు, గెంటెన శేఖర్, భూతపాటి రమణ, మైనార్టీ నాయకులు బాషా, పెద్ద గౌస్, పిడుగు జయరాములు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# రైతులు పంటలసాగు యాజమాన్య పద్ధతులు పాటించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంటలసాగుయాజమాన్యపద్ధతులు తప్పకుండా పాటించాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ కోరారు. గురువారం మండలంలోని వాసిలిలో మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ గంధకం కలిసిన రసాయనికెరువైె అయిన 20-20-0-13 వంటివాటిని వినియోగిస్తే నేల చౌడుబారుతుందని, వేరుకుళ్ళు, సల్ఫర్‌ఇంజురీ లాంటి సమస్యలు పంటలో కన్పిస్తున్నాయని, వాటిని వాడడం ఆపేయాలని దేవసేనమ్మ సూచించారు. మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. రైతులు యూరియా పొలంలో చల్లడానికి బదులుగా నానో యూరియా 500మి.లీ ఒక ఎకరానికి పిచికారీ చేయడం వలన అంతేస్థాయిలో నత్రజని ఎరువును పొలానికి అందించవచ్చన్నారు. ప్రతి రైతు తాము సాగుచేసే పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని కిషోర్‌బాబు సూచించారు. అనంతరం రైతులు, అధికారులు వాసిలి పొలాల్లో సాగులో ఉన్న వరిపైరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఏఏ పి.ఈశ్వరయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు

## - సోమిరెడ్డి, అజీజ్, కోటంరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి నేతలు కంభం విజయరామి రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, డాక్టర్ జెడ్ శివ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు. ఎన్టీఆర్ మనవడిగా



చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారున్నారు. నారా లోకేష్ యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరపాలెం సచివాలయంను సందర్శన

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెం సచివాలయంను జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి మోహన్ రావు సందర్శించినారు. దేవరపాలెం సచివాలయ పరిధిలో జరుగుతున్న ఎంఎస్ఎంఈ సర్వే, పై దేవరపాలెం సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. అనంతరం సచివాలయ సిబ్బంది పనితీరుని పరిశీలించారు. పంచాయతీ రికార్డును కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టును ఢీ కొట్టిన కారు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుగ్గుంట వద్ద ప్రమదావశాత్తు ఓ కారు చెట్టును ఢీ కొట్టింది. వివరాల మేరకు నెల్లూరులోని మను మసిద్ధి నగర్‌కు చెందిన శ్రీనివాసులు రాపూరు నుంచి నెల్లూరుకు కారులో వెళ్తుండగా పొదలకూరు మండలం దుగ్గుంట గ్రామ



సమీపంలోకి వచ్చే సరికి కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. అదృష్టవశాత్తూ కారు నడుపుతున్న శ్రీనివాసులకు ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం.

## ప్రతిభ చూపిన ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీనివాసా ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గీతాజ్ఞానయజ్ఞసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. 25 పాఠశాలల విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొనగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవతరగతి విద్యార్థిని ఎం.మనస్విని ప్రధమస్థానం కైవసం చేసుకోగా 9,10తరగతుల విభాగంలో ఎల్.చరణ్ ద్వితియస్థానం పొందారు. ఈ విద్యార్థులను అతిథులు సోమవరపు సుబ్బరాయుడు, సోమవరపు యానాదిరెడ్డి, రామయ్యస్వామి తదితరులు అభినందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, ప్యానల్‌హెడ్మాస్టర్ బి.సి.పెంచలయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ విద్యార్థులకు భగవద్గీత పోటీలకు శిక్షణనిచ్చిన తెలుగుపండిట్ మధుసూధనశాస్త్రిని కూడా ప్రధానోపాధ్యాయిని అభినందించారు.

## భగవద్గీత మండలస్థాయి పోటీలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీ శ్రీనివాసా ఉన్నత పాఠశాలలో గీతజ్ఞానయజ్ఞసమితి ఆధ్వన్యంలో ప్రతిఏటా లాగే ఈదపాకూడా గురువారం మండల స్తాయి భగవద్గీత పోటీలను నిర్వహించారు. భగవద్గీతలోని 11వ అధ్యాయం విశ్వరూపసందర్శనయోగంలోని శ్లోకాల కంఠస్థ పోటీలను మండలస్థాయిలో నిర్వహించారు. విజేతలకు బహుమతీప్రధానం గావించి ఆ శ్లోకాలను నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అతిథులను, నిర్వాహకులను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు భారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, విహెచ్‌పి జిల్లా నాయకుడు సోమవరపు యానాదిరెడ్డి, రామయ్యస్వామి, పొన్నూరు హరికృష్ణ, స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఉపాధ్యాయిని భారతికి డాక్టరేట్

## పలువురిచే సన్మానాలు, అభినందనలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని వేలూరు భారతికి యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. తెలుగు విశ్వవిద్యాలయం తెలుగుప్రొఫెసర్‌గా ఉంటూ ఒక శతాబ్ధపు రాయలసీమ కధానిక స్త్రీ అనే అంశంపై ఆమె పరిశోధనగావించి సమర్పించగా విశ్వ విద్యాలయం వారు డ్టారేట్ ప్రధానం చేశారు. ఆమెను గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినిలు శాలువాలు,పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి అబి నందనలు తెలిపారు. డాక్టరేట్ పొందిన భారతిని యుటిఎఫ్ నాయకులు ఎం.గంగాధర్, శివప్రసాదురావు, ఖాదర్‌బాషా, పార్లపల్లి సుధాకరరావు, పి.ఎన్.మస్తాన్, కె.పెంచలయ్య, డి.సుబ్బారావు, తదితరులు శాలువాలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# ట్రాఫిక్.. పరేషాన్

**జలదంకి బస్టాండ్ సెంటర్లో ప్రతిరోజు ట్రాఫిక్ ఇబ్బందులు**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ సమస్యలు గగనంగా మారాయి. ప్రతినిత్యం ఇక్కడ వందలాది వాహనాలు వెళుతుంటాయి ఇక్కడి నుండి కావలి నుండి ఉదయగిరి కడప బద్వేలు బెంగుళూరు వరకు నిత్యం ఆర్టిసి బస్సులు కూడా తిరుగుతూ ఉంటాయి. జలదంకి బస్టాండ్ ఆవరణలో ప్రతినిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనాలు దాదాపు అరగంట సేపు ఆగిపోతుంటాయి జలదంకి మీదుగా మండలంలో పలు గ్రామాలకు ప్రయాణించే వాహనదారులు కూడా ట్రాఫిక్ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు పెద్దపెద్ద వాహనాలు వచ్చినప్పుడు గట్టుపల్లి రోడ్డు నుండి బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న మలుపులో పలు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయంపై పలుమార్లు పోలీసులు వచ్చిన ప్రయోజనం కనిపించడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి జలదంకి మండల కేంద్రంలోని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**

**ఏపీని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు..**

# లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం



- ప్రజా దర్బార్‌తో రాష్ట్రవ్యాప్తంగా సమస్యల పరిష్కారం
- గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులతో వెట్టి చాకిరి
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన ని ఘనంగా
- నిర్వహించడం ఆనందంగా ఉంది
- భవిష్యత్ ముఖ్యమంత్రి నారా లోకేష్
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను పాఠశాలలో విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి అన్నారు. గురువారం మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని నగరంలోని పలు ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో ఆయన 9, 10 తరగతి విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్లు జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. మొదటగా సెట్టిగుంట రోడ్డు నందు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు పరీక్ష అట్టలు జామెంట్రీ బాక్సలను అందజేశారు అనంతరం స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ స్కూల్, బివిఎస్, ఏసీ నగర్ ఎంసిహెచ్ఎస్, హై స్కూల్ తదితర పాఠశాలల్లో 9, 10 తరగతుల విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నారా లోకేష్ కష్టపడి పని చేస్తున్నారన్నారని, గత నెలలో దేశ విదేశాల నుండి రాష్ట్రానికి 100 కంపెనీల ప్రతినిధులతో సంప్రదించి పరిశ్రమలను తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. కేవలం మంగళగిరికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులతో పాఠశాలల్లోని మరుగుదొడ్లను సెల్ ఫోన్ ద్వారా అప్లోడ్ చేయించడం, బ్రాందీ షాపుల వద్ద కాపలా ఉంచారని అలాంటి దుస్థితి నుండి ఉపాధ్యాయులకు నారా లోకేష్ ఉపశమనం కల్పించారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా నారా లోకేష్‌ను చూడబోతున్నామని పట్టాభి రామిరెడ్డి పేర్కొన్నారు. ముందుగా నగరంలోని హరినాథపురం నుండి పప్పుల వీధి వరకు తెలుగుదేశం పార్టీ యువకులతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనధికార లేఔట్లను తొలగించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో ఉన్న అనధికార లేఔట్ల ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధురుపాడులో తూర్పు వైపునున్న సర్వేనెంబర్ 34లో గల 3.5 ఎకరాల లేఔట్లు గుర్తించినట్లు కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ లేఔట్ పరిధిలోగల ప్లాట్లు యొక్క సరిహద్దు రాళ్ళను మరియు రోడ్లు, కాలువలను జెసిబి ద్వారా తొలగించడం జరిగిందని తెలిపారు. లేఔట్లకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదని కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

## ఎన్సీడీ స్క్రీనింగ్ సర్వే తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో డబ్ల్యూహెచ్వో ఆదేశాల మేరకు గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యఆరోగ్య సిబ్బంది నిర్వహించిన ఎన్సీడీ స్క్రీనింగ్ సర్వేను ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఎన్సీడీసీడీ పరిశీలన అధికారి వాసవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్దేశించిన విదంగా సర్వేలో స్క్రీనింగ్ చేసి ప్రజలకు వివరాలు తెలియచేస్తున్నారా లేదా అనే విషయాలను సర్వే పూర్తయిన ఇళ్లను సందర్శించి ప్రజల నుంచి సమాచారం రాబట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి వినీత, సీహెచ్వి శివకుమారి, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ భూములు పరిశీలించిన అనిల్ అంబానీ

**గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు నెలకొల్పే అవకాశం**
**అధికారుల సమక్షంలో రికార్డులు పరిశీలించిన వైనం**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం తీర ప్రాంతం వెంబడి ఉన్నటువంటి కోస్టల్ ఆంధ్ర పవర్ లిమిటెడ్ భూములను గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ పరిశీలించారు. సుమారు 16 సంవత్సరాల క్రితం ఈ భూములను సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రానికి కేటాయించగా ఇప్పటివరకు ప్రాజెక్ట్ నిర్మాణం లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా ప్రాజెక్ట్ చేసే విధంగా చర్యలు తీసుకున్నాయి. ఈ మేరకు గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టును రిలయన్స్ భూముల్లో ఏర్పాటు చేయాలని ఆలోచన ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు అనిల్ అంబానీతోపాటు గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ ప్రతినిధులు ఈ భూములు పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది అనిల్ అంబానీతో ఈ భూములు చూసినారు. భూముల రికార్డులను పరిశీలించారు. ఈ భూముల్లో ప్రాజెక్ట్ నెలకొల్పితే మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయని అంశం పైన సమగ్రంగా అధికారులు తెలియజేశారు. సమీపంలో కృష్ణపట్నం పోర్టు తో పాటు వివిధ పరిశ్రమలు ఉన్నట్లు గుర్తించారు. త్వరలోనే ఒక అంగీకారం వస్తుందని ప్రభుత్వ అధికారులు తెలియపరిచారు. అనిల్ అంబానీ రాకతో ప్రాజెక్టు వస్తుందన్న భావన కలిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

## 42 కేజీల కేక్‌ను కట్ చేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 42కేజిల కేక్‌ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కట్ చేసి నారా లోకేష్ కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి యువతలో ఉత్తేజం కలిగించి ప్రజల ఆశీస్సులను యువనాయకుడు నారా లోకేష్ పొందారన్నారు. జన్మదినం నాడు కూడా కుటుంబానికి దూరంగా రాష్ట్ర ప్రజలే కుటుంబంగా వారి భవిష్యత్తే ధ్యేయంగా దావోస్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో ఐ.టి కంపెనీలతో చర్చలు జరుపుతూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పర్యటన సందర్భంగా పలు ప్రాంతాలను పనులను పరిశీలన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జనవరి 28వ తేదీన జిల్లా కలెక్టర్ పర్యటిచ్చి పలు ప్రారంభోత్సవ కానున్న కానున్న పనులు సమస్యలను కావలి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. స్థానిక వెంగళరావు నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. అలాగే కావలి కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ అక్కడినుండి రైల్వే అండర్ ప్రోస్ బ్రిడ్జి మీదుగా ముసునూరు కనెక్టివిటీని పరిశీలించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న ఉర్దూగర్ షాది ఖానాను పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగాదేశాలు జారీ చేశారు. అలాగే వెంగళరావు నగర్‌లో ఉన్న ఒంటేరు వరదారెడ్డి పార్క్‌ను పరిశీలించి పిల్లల ఆడుకోవడానికి పెద్దలు నడవడానికి వాకింగ్ ట్రాక్, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం మినీ స్టేడియంలో పరిశీలించారు. 30 అడుగుల వాకింగ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ డి.ఈ. సాయిరాం, టిపిఓ వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మినీ స్టేడియంలో కేసీఏ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేసేందుకు ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. వారికి క్రీడాకారులు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ క్రీడాకారులతో ఆడి ఉత్తేజపరిచారు. అనంతరం నారా లోకేష్ జన్మదిన సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసినారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ.. కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరును నామకరణం చేస్తూ జీవోను విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి రాంప్రసాద్ రెడ్డి షాప్ చైర్మన్ రవి నాయుడుని మైదాన అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మినీ స్టేడియంలో 30 అడుగుల వాకింగ్ ట్రాక్ను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు క్రీడల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు క్రీడాకారులు నిర్వాహకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపస్ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం (ఆపస్) ఆధ్వర్యంలో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి (పరాక్రమదివస్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్తవ్యబోద్‌దివస్‌లో బాగంగా ఆపస్ ఆధ్వర్యంలో ప్రతిఏటా వివేకానందుని జయంతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని నాయకులు పేర్కొన్నారు. స్తానిక ఆపస్ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈకార్యమంలో సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయనాయకులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో దేశం కోసం ప్రతి ఆపస్ కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రమణారెడ్డి, రాఘవరెడ్డి, డివిజన్ కార్యదర్శి పెంచలరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, నరశింహారెడ్డి, సంఘ సభ్యులు వెంకయ్య, మాధవరెడ్డి, నరశింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలుకల నివారణపై అవగాహన

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వరి పంటలో ఎలుకుల నివారణపై కృష్ణపట్నం రైతాంగానికి గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కృష్ణపట్నం గ్రామ సచివాలయం నందు అవగాహన కార్యక్రమాన్ని ఆ శాఖ అధికారులు నిర్వహించారు. వరిలో ఎలుకలు ఏ విధంగా నిర్మూలించాలనే అంశంపై క్షేత్ర స్థాయిలో తెలియజేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని జోత్స్న రాణి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. ఎలుకలు నివారణ తప్పనిసరిగా చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వక్ఫ్‌స్థలాలు కొనుగోలు చేసి నష్టపోవద్దు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వక్ఫ్‌కు సంబంధించిన స్థలాలు ఎవరూ ఆక్రమించరాదని, ఎవరూ కొనుగోలుచేసి నష్టపోరాదని జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ ఖుదావన్ హెచ్చరించారు. ఆయన గురువారం ఆత్మకూరులోని వక్ఫ్‌స్థలాలను పరిశీలించారు. పట్టణంలోని సుల్తాన్‌షాహిద్‌దర్గాకు సంబంధించిన స్థలాలు వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉన్నాయని, సర్వేనెంబర్ 852లో 2.35 ఎకరాల భూమిని కొందరు అమ్మడానికి చదును చేశారన్న సమాచారంతో పరిశీలించామన్నారు. ఈస్థలాలు అన్నీ 22ఏ/ఐసి బ్లాక్‌లిస్టులో ఉన్నాయని, ఎవరైనా కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ కాబోవని ఆయన తెలిపారు. వక్ఫ్‌స్థలాలు ఆక్రమించిన వారికి నోటీసులు జారీచేశామని ఖుదావన్ పేర్కొన్నారు.

# దేపూరు గిరిజనకాలనీలో బోరు ఏర్పాటు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరు గిరిజన కాలనీలో తాగునీటికోసం నూతనంగా ఒక బోరును ఏర్పాటుచేశారు. ఈ కాలనీలో తాగునీటి సమస్య గురించి సర్పంచ్, గ్రామ తెలుగుదేశం నాయకులు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన మండలపరిషత్ నుండి నిధులు కేటాయించడంతో గురువారం బోరును వేయించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సిద్దవటం ఆదిశేషారెడ్డి, టిడిపి నాయకులు నాయుడు పెంచలనాయుడు, తూమాటి తిరుపతినాయుడు, కొమ్మి తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు. తాగునీటి సమస్య పరిస్కరిం చిన మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కత్తితో బెదిరింపు 5వేలు అపహరణ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బాలాజీ నగర్‌కు చెందిన లారీ డ్రైవర్ పతంగి వెంకయ్య కప్పరాళ్ల తిప్ప సెంటర్ నుండి వాహనం లిఫ్ట్ అడగడంతో అటుగా వెళుతున్న సముద్రాల క్రాంతి (లేట్) నాగరాజు బైక్‌పై ఎక్కించుకొని తెల్లగుంట సమీపంలో ఆపి లారీ డ్రైవర్‌ను కత్తితో బెదిరించి తన వద్ద ఉన్న 5వేల రూపాయలు తీసుకున్నాడని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడని బిట్రగుంట ఎస్ఐ బోజ్యా నాయక్ తెలిపారు. కేసు వివరాల మేరకు నెల్లూరు బాలాజీ నగర్‌కు చెందిన లారీ డ్రైవర్ పతంగి వెంకయ్య లారీలో కావలి నుండి నెల్లూరుకి వస్తుండగా కడనూతల గ్రామం వద్ద హైవే రోడ్డు మరమ్మత్తులు జరుగుతుండగా లారీ డైవర్షన్ వద్ద హైవే సెక్యూరిటీ వాళ్లతో గొడవపడి పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేసి మద్యం సేవించేందుకు కప్పరాళ్ల తిప్ప సెంటర్లో వాహనంను లిఫ్ట్ అడగగా సముద్రాల క్రాంతి లిఫ్ట్ ఇచ్చి అతని బెదిరించి అతని వద్ద ఉన్న 5వేల రూపాయలు తీసుకున్నారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, నిందితుడు పాత నేరస్తుడు సముద్రాల క్రాంతి గుర్తించగా అతన్ని అదుపులోకి తీసుకున్నామని, నిందితుడుపాత నేరస్తుడు అని నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామన్నారు.

# అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని వవ్వేరు ఏరియాలో కనిగిరి రిజర్వాయర్‌ను ఆక్రమించి, హిందువులు కర్మకాండలు చేసుకునే స్థలాన్ని ఆక్రమించి చర్చి నిర్మిస్తున్నారని వెంటనే అక్రమ కట్టడాలను ఆపివేయాలని స్థానికులతో కలిసి మండల తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజా, కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిలకు వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది.